10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 21 సెప్టెంబర్ 2024 | పేజీలు 8



# డబుల్ బెడ్రూమ్ ఇళ్ళలో...
# స్థానికుల కోటాకి డిమాండ్

## లోకల్ కోటా అమలుకు బీజేపీ నేతలు వినతిపత్రం..

- డబుల్ బెడ్‌రూమ్‌లను స్థానికేతరులకు కేటాయింపు తక్షణమే విరమించుకోవాలి..
- దుండిగల్, బాచుపల్లి మండలాల్లో ఖాళీగా ఉన్న 310 డబుల్ ఇండ్లు స్థానికులకు కేటాయించాలి..
- రాజేంద్రనగర్ ప్రాంతాల ప్రజలకు కేటాయింపుకు క్షేత్రస్థాయి పరిశీలనపై.. బీజేపీ అభ్యంతరం..
- మేడ్చల్ జిల్లా కలెక్టర్, ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బీజేపీ నేత ఆకుల సతీష్..



డబుల్ ఇళ్ళ కేటాయింపులో స్థానిక కోటాకై బీజేపీ నేతలు ఆర్డీవోకి వినతిపత్రం..



డబుల్ ఇళ్ళ ప్లాట్లను పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ అధికారులు..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు స్థానికుల కోటాను.. స్థానికులకే కేటాయించాలని.. ఇతర ప్రాంతాల ప్రజలకు దుండిగల్, బాచుపల్లి మండలాల్లో కేటాయింపు తక్షణమే విరమించుకోవాలని బీజేపీ నాయకులు కలెక్టర్‌కి, ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు..ఖాళీగా ప్లాట్లను స్థానికులకే మంజూరు చేయాలని బీజేపీ నేత ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. బాచుపల్లి మండలంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు లబ్ధిదారులకు కేటాయించగా..! స్థానిక కోటా కింద మంజూరు చేయడానికి ఖాళీగా ఉంచిన 134 ప్లాట్లు.. దుండిగల్ మండలం డి.పోచంపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ 176 ప్లాట్లను, స్థానిక కోట కింద తక్షణమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.. రెండు మండలాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 310 ప్లాట్లను..! రాజేంద్రనగర్ ప్రాత వాసులకు కేటాయించేందుకు అధికారులు నివేదిక సిద్ధం చేస్తున్నారని అన్నారు.. అందుకోసం రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ అధికారులు, హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని..జిల్లా కలెక్టర్, ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు..

మేడ్చల్ డీసీపీ కార్యాలయంలో గంజాయితో డీసీపీ కోటిరెడ్డి ప్రెస్‌మీట్..



# ఒరిస్సా 'టు' ఢిల్లీ..
# గంజాయి రవాణా

- రూ.30 లక్షలు విలువైన.. 86 కిలోల గంజాయి.. దుండిగల్ ఓఆర్ఆర్‌పై స్వాధీనం..
- ఇద్దరు నిందితులు అరెస్ట్.. పరారీలో మరో ముగ్గురు..
- మేడ్చల్ డీసీపీ కార్యాలయం పేట్ బషీరాబాద్‌లో డీసీపీ కోటిరెడ్డి ప్రెస్‌మీట్..
- రాజేంద్ర నగర్ ఎస్‌వోటి పోలీసులు, దుండిగల్ పోలీసులు జాయింట్ ఆపరేషన్..
- దుండిగల్ ఔటర్ రింగ్‌రోడ్డుపై కారును తనిఖీ చేయగా [illegible] పట్టుబడింది..




పట్టుబడిన గంజాయితో దుండిగల్, రాజేంద్రనగర్ ఎస్‌వోటి పోలీసులతో డీసీపీ కోటిరెడ్డి..




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** ఒరిస్సా నుండి ఢిల్లీకి గంజాయి రవాణ చేస్తున్న ముఠా పోలీసులకు పట్టు బడింది.. శుక్రవారం మేడ్చల్ డీసిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మేడ్చల్ డీసిపి కోటిరెడ్డి వివరాలను వెల్లడించారు.. డీసిపి తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సునీంద్ర కుమార్ సింగ్,ఒరిస్సా నుండి వివిధ ప్రాంతాల్లోని వ్యక్తులకు గంజాయి సరఫరా చేస్తుంటాడు.. ఈ క్రమంలో గంజాయిని సప్లయ్ చేసే రాజు అనే వ్యక్తితో

-2లో

# ఇకపై హైడ్రా మరింత పవర్ ఫుల్..

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం




**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాళాల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా విషయంలో కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో (సెప్టెంబర్ 20) జరిగిన భేటీలో హైడ్రాకు విస్తృత అధికారులు కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

-2లో

# చెప్పిందేంటి.. చేస్తున్నదేంటి..? కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? అని ప్రశ్నించారు. 'ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు. రైతు భరోసా, రుణమాఫీపై ఎన్నికల వేళా బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేలచూపులు చూస్తున్నాడు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా కుండా బద్దలు కొట్టాడు. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం

-2లో



# ఒరిస్సా 'టు' ఢిల్లీ.. గంజాయి రవాణా..






కారులో గంజాయి సెటప్‌ను పరిశీలిస్తున్న డీసీపీ కోటిరెడ్డి..



గంజాయి రవాణాలో పట్టుబడిన కారు..

## గంజాయి రవాణాకు భార్య-భర్తల్లా..!

సునీంధ్ర కుమార్ సింగ్‌హా గంజాయిని ఢిల్లీకి తరలించేందుకు.. పోలీసులకు అనుమానం రాకుండా, పోలీసుల దృష్టి మరల్చడానికి పక్కా పథకం వేశారు.. దీంతో ఒరిస్సా, మల్కన్ గిరి జిల్లాకు చెందిన లక్ష్మీ అనే మహిళకు అరు వేల రూపాయలు ఇస్తానని తన భార్యగా నటిస్తూ డిల్లికిహారావాలని ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు.. దారిలో ఎవరైనా వాహనాన్ని ఆపి నట్లయితే, వైద్యం కోసం డిల్లికి వెళ్లున్నామని చెప్పాలని, ఒప్పించి తనతో తీసుకు వచ్చాడు. హైదరాబాద్ వరకు సాఫీగానే సాగిన వారి ప్రయాణం హా పోలీసులకు చిక్కి కటాకటాలపాలయ్యారు..

- మొదటి పేజి తరువాయి

సునీంధ్ర కుమార్‌కు పరిచయం ఏర్పడింది. అదే క్రమంలో సునీంద్ర కుమార్‌కు సంబంధించిన హెూండా సిటీ కారులో గంజాయి సరఫరా చేయడానికి ప్రత్యేకంగా భాక్స్‌లు తయారు చేసి ఇచ్చాడు.. దీంతో ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి ఓ ముఠాగా ఏర్పడ్డారు.
వీరువురికి శివ అనే వ్యక్తి తోడయ్యాడు.. డిల్లీలో నివసించే అమిత్ అగర్వాల్ అనే వ్యక్తికి గంజాయి సరఫరా చేయడానికి సునీంద్ర కుమార్ సింగ్ ఒప్పందం కుదుర్చుకున్నాడు.. అ విషయం రాజుకు చెప్పడంతో శివతో కలిసిహకారును తీసుకెళ్లి 86 కిలోల గంజాయినిహా ప్రత్యేకంగా తయారు చేసిన బాక్స్‌లో సెట్‌చేసి, ఆంధ్ర ఒరిస్సా భార్డర్‌లో సునీంద్ర కుమార్ సింగ్‌కు అందజేశారు.. అక్కడి నుండి హైదరాబాద్ ,ముంబయి మీదుగా డిల్లీకి వెళుతున్నారనే, విశ్వసనీయ సమాచారం మేరకు.. రాజేంద్ర నగర్ ఎస్‌వోటి పోలీసులు, దుండిగల్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు.. దుండిగల్ ఔటర్ రింగ్‌రోడ్డుపై కారును తనిఖీ చేయగా గంజాయిహపట్టుబడినట్లు డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్ పత్రికా సమావేశంలో వెల్లడించారు.. కారుతో పాటు 30 లక్షల విలువైన 86 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. స్మగ్లింగ్ చేస్తున్న నిందితులు సునీంద్ర సింగ్, అతని భార్యగా నటించిన లక్ష్మీ అనే మహిలను అదుపులోకి తీసుకున్నారు.. మరో ముగ్గురు అమిత్ అగర్వాల్, రాజు, శివలు పరారిలో ఉన్నారు.. సునీంద్ర కుమార్ సింగ్ అనే వ్యక్తి ఇదివరకే రెండు కేసులలో నిందితుడిగా ఉన్నాడని డీసిసి తెలిపారు. గంజాయి స్మగర్లను పట్టుకున్న రాజేంద్ర నగర్ ఓస్‌వోటి పోలీసులను డీసీపీ కోటిరెడ్డి అభినందించారు..

గంజాయి సమాచారం తెలిస్తే 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని డీసిపి సూచించారు. పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలోహా మేడ్చల్ ఏసీపి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డిసిపి పురుషోత్తం, రాజేంద్రనగర్ ఎస్‌వోటి ఇన్‌స్పెక్టర్‌హారమణారెడ్డి, దుండిగల్ ఇన్‌స్పెక్టర్‌హాసతీష్, ఎస్సై శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..




## ఇకపై హైడ్రా మరింత పవర్ ఫుల్..

- మొదటి పేజి తరువాయి

ఇకపై హైడ్రాకు మరిన్నీ పవర్స్ కల్పించి.. పూర్తి స్వేచ్ఛగా పని చేసుకునేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీనితో పాటుగా మరికొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని మూడు యూరివర్శిటీల పేరు మార్పుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోఠి మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు, టెక్స్‌టైల్ అండ్ హ్యాండ్లూమ్ వర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపుజి పేరు పెట్టేందుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. వచ్చే ఖరీఫ్ సీజన్ నుండే సన్న వడ్లకు రూ.500 బోనస్‌తో పాటు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ ఎస్టిమేటేడ్ రివైజ్డ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## చెప్పిందేంటి.. చేస్తున్నదేంటి..? కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? ఇది ముమ్మాటికీ మోసం, నయవంచన. నమ్మక ద్రోహాన్ని రైతులు ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతుకోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు' అంటూ కేటీఆర్ ట్వీట్‌చేశారు.

## కాళేశ్వరం కమిషన్ విచారణ మళ్లీ షురూ

హైదరాబాద్ పెన్ పవర్:కాళేశ్వరం కమిషన్ ఓపెన్ కోర్టు విచారణ సెప్టెంబర్ 20 నుంచి మళ్లీ ప్రారంభమైంది. కమిషన్ పబ్లిక్ హియరింగ్ కు చీఫ్ ఇంజనీర్లతో సహా అడ్మినిస్ట్రేషన్ అధికారులు 9 మంది హాజరయ్యారు. కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ ఒక్కొక్కరిని విడివిడిగా క్రాస్ ఎగ్జామినింగ్ చేస్తున్నారు. ఆగస్ట్ నెలలో కమిషన్ 15 మందికి పైగా విచారించింది కమిషన్. అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని విచారించనుంది కమిషన్. %చీఱుూా%, పుణె నివేదిక కోసం లేఖలు రాసిన కమిషన్ కు.. అవసరమైన సమాచారాన్ని అందజేస్తామని ఆయా బృందాలు తెలిపాయి.





# ఓటుకు నోటు కేసు: రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

# బీఆర్ఎస్ నేతల పిటిషన్ ను తోసిపుచ్చిన కోర్టు

**కేసు విచారణను వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ జగదీశ్‌రెడ్డి పిటిషన్**

**హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా అని సుప్రీం ప్రశ్న**

**రేవంత్‌రెడ్డి దర్యాప్తును ప్రభావితం చేశారనడానికి ఆధారాలు లేవన్న న్యాయస్థానం**

**అపోహలతోనే పిటిషన్ దాఖలు చేశారని పిటిషనర్‌కు మొట్టికాయలు**




**హైదరాబాద్ పెన్ పవర్:**ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. జగదీశ్‌రెడ్డి పిటిషన్ కేవలం అపోహలపై ఆధారపడి దాఖలైందని న్యాయస్థానం అభిప్రాయపడింది. విచారణను ప్రభావితం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాబట్టి ఈ దశలో పిటిషన్‌ను ఎంటర్‌టైన్ చేయడం కుదరదని తేల్చి చెప్పింది. ప్రతివాది రేవంత్‌రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనుకోవడం అపోహ మాత్రమేనని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో కనుక అలాంటి పరిస్థితి వస్తే పిటిషనర్ తమను ఆశ్రయించవచ్చని పేర్కొంది. అలాగే, కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌రెడ్డిని ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ప్రాసిక్యూట్ చేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హోంమంత్రిగానూ ఉన్నారని, ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాదులు వాదించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా? అని ప్రశ్నించింది.

# ఎస్ఎల్‌బీసీ  పనులకు రూ.4వేల 637

# కోట్ల నిధులు: కేబినెట్ నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:** నల్లగొండ జిల్లా ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఎస్ఎల్‌బీసీ నిర్మాణ పనులకు రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించింది. శు క్రవారం సెప్టెంబర్ 120, 2024న నిర్వహించిన కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఎల్‌బీసీ పనులకు నిధులు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.4వేల 637 కోట్ల నిధులు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. 2027 సెప్టెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ డిండి ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరితగతిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మరో వైపు గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాళాల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా విషయంలో కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో (సెప్టెంబర్ 20) జరిగిన భేటీలో హైడ్రాకు విస్తృత అధికారులు కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇకపై హైడ్రాకు మరిన్నీ పవర్స్ కల్పించి.. పూర్తి స్వేచ్ఛగా పని చేసుకునేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీనితో పాటుగా మరికొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

రాష్ట్రంలోని మూడు యూనివర్శిటీల పేరు మార్పుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోఠి మహిళా వర్శిటీకి చాకలి ఐలమ్మ పేరు, తెలుగు వర్శిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు, టెక్స్ టైల్ అండ్ హ్యాండ్లూమ్ వర్శిటీకి కొండా లక్ష్మణ్ బాపూజి పేరు పెట్టేందుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. వచ్చే ఖరీఫ్ సీజన్ నుండే సన్న వడ్లకు రూ.500 బోనస్‌తో పాటు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ ఎస్టిమేటేడ్ రివైజ్డ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం..

## పలుప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయం



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ సిటీలో మళ్ళీ భారీ వర్షం మొదలైంది. పదిరోజులు గ్యాప్ ఇచ్చి వరుణుడు మరోసారి హైదరాబాద్ నగరంపై ప్రతాపం చూపించాడు. శుక్రవారం సెప్టెంబర్ 20 సాయంత్రం నుంచి హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.. దాదాపు గంటనుంచి వాన పడుతోంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. మలక్ పేట, దిల్సుఖ్ నగర్, సైదాబాద్, చంపాపేట, చాదర్ ఘాట్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. మరోవైపు కూకట్ పల్లి పరిసర ప్రాంతాల్లో కూడా వర్షం కురుస్తోంది. రోడ్లపై నీళ్లు నిలిచాయి. చందానగర్, మియాపూర్ పరిసర ప్రాంతాల్లో వానపడుతోంది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో కూడా వర్షం కురుస్తోంది. బోడుప్పల్ , ఫీర్జాదీగూడ, ఉప్పల్ ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురుస్తోంది.దీంతో వాహనాలరాకపోకలకు అంతరాయం కలిగింది. వాహనదారులు బండ్లు పక్కకు నిలుపుకొని వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , పంజాగుట్ట, మాదాపూర్, యూసుఫ్ గూడ, అమీర్ పేట్ పరిసర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. దీంతో వాహనాల రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.. ఆఫీసులనుంచి ఇండ్లకు చేరుకునే క్రమంలో వాహన దారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## కేపీహెచ్‌బీ లేడీస్ హాస్టల్‌లో

## యువతి ఆత్మహత్య



**హైదరాబాద్ పెన్ పవర్:**జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ రోడ్డు నెంబర్ 3లోని ఓ లేడీస్ హాస్టల్‌లో ఉంటున్న స్నేహ(34) ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. అయితే, గతంలో రెండు వివాహాలు చేసుకోగా అవి విడిపోవడంతో ప్రస్తుతం కుటుంబానికి దూరంగా ఉంటున్న స్నేహ.. జీవితంపై విరక్తి చెంది ఇవాళ (సెప్టెంబర్ 20) హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకుంది. గమనించిన హాస్టల్ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. హాస్టల్‌కు చేరుకున్న పోలీసులకు ఘటన స్థలంలో సూసైడ్ లెటర్ లభ్యమైంది. "గత 17 సంవత్సరాలుగా తను చనిపోవాలని అనుకుంటున్నా.. నా చావుకు ఎవరు కారణం కాదు" అని సూసైడ్ నోట్ రాసి స్నేహ ఆత్మహత్యకు పాల్పడింది. స్నేహ తండ్రి ఆకుల సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

